ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 01 అక్టోబరు, 2026 | పేజీలు : 08

## కరీంనగర్ నూతన కలెక్టరేట్



# కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం






## సిరిసిల్ల గడీని నేల మట్టం చేద్దాం





వార్త మెయిన్‌లో...

## ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో.. స్థానిక రైతులకు మరింత ప్రయోజనం



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి

వివరాలు మెయిన్‌లో...

## అధికారుల చర్యలు కేవలం నోటీస్‌లకే పరిమితమా?



వివరాలు మెయిన్‌లో...

# జాతీయ యోగా పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థిని



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశా లకు చెందిన పదో తర గతి విద్యార్థిని టి. కమలిని జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపి కైంది.ఇటీవల కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అండర్–14 నుంచి 16 ఏళ్ల విభాగంలో కమలిని తృ తీయ స్థానం సాధించింది.దీంతో అక్టోబర్ 3 నుంచి 6వ తేదీ వరకు రాజస్థాన్‌లోని జైపూ ర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు ఆమె ఎంపికైనట్లు జగిత్యాల జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి మనోజ్ తెలిపారు.జాతీయ పోటీలకు ఎంపి కైన కమలినిని,పిఇటి మధులికను పాఠశాల ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయులు,యోగా అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా రోడ్డ రాజు నియామకం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా వేంపల్లి గ్రామానికి చెందిన రోడ్డ రాజు నియామకమయ్యారు. ఈమేర కు బుధవారం రోజున టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నా . తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి గా నియమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ పటిష్టతకు తోడ్పడు అందిస్తానని తెలిపారు.రాజు నియామక పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నియమితులయ్యారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య బు ధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు నేతృత్వంలో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి పాషా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఆయనను పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభినందించారు.

# సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.నియోజకవర్గ పరిధిలోని 18 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 3,94,500/ విలువగల ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్సీ ఎల్. రమణ గారి క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,ముఖ్య నాయకులు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాధితుల అర్జీలను స్వీకరించి, సకాలంలో సాయం అందేలా ఎమ్మెల్సీ ఎల్. రమణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అత్యవసర సమయంలో స్పందించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు,పట్టణ కౌన్సిలర్ కోరుకంటి రాము,మాజీ జడ్పీటీసీ కొలముల రమణ,వొళ్ళెం మల్లేశం,దయ్యాల మల్లారెడ్డి,వొళ్ళాల గంగాధర్,వనమాల నిరంజన్,సాగి సత్యం రావు,మండల అధ్యక్షులు బర్కం మల్లేశం,తేలు రాజు,అనంతుల గంగారెడ్డి,రత్నాకర్ రావు,చిట్నేని రవీందర్ రావు,బాదినేని రవి,నీలి ప్రతాప్, నవ్వోత్ రవీందర్,అనుమల్ల మహేష్,అరవెల్లి లక్ష్మణ్, చిరంజీవి,అజ్గర్ ఖాన్,చెట్టే రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, కో కన్వీనర్ రాయమల్లు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య అన్నారు. బుధవారం రైస్ మిల్లులో పనిచేసే బిహారి అమాలి కార్మికులు సిఐటియు లో చేరగా తాండ్ర అంజయ్య, సిఐటియు కోకన్వీనర్ మాతంగి రాయమల్లు వారిని సిఐటియు లో కి ఆహ్వానించారు.సిఐటియు బిహారి హమాలీ కార్మికుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మాతంగి రాజమల్లు, అధ్యక్షులుగా బచ్చన్ దేవ్, కార్యదర్శిగా విజయ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా బల్దేవ్ సర్దార్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు, పెన్షన్ అమలు చేయాలని కూలి రేట్ల నిర్ణయించే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలో సిరిసిల్లకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన బహిరంగ సభకు బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,,కార్యకర్తలు,ప్రజ్జా ప్రతినిధులు భారీ సంఖ్యలో చలో సిరిసిల్ల కార్యక్రమానికి తరలి వెళ్లారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిరిసిల్లలో నిర్వహించే బహిరంగ సభ ,వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ స్థాయి నాయకుల పిలుపు మేరకు మండలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో మండల కేంద్రానికి తరలివచ్చారు.మండల కేంద్రమైన గొల్లపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,మండల మరియు పట్టణ అధ్యక్షులు,కార్యకర్తల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు,పలు కార్లలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా సిరిసిల్లకు పయనమయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దతుగా సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సంఘీభావంగా మండలం నుండి పార్టీ క్యాడర్ మొత్తం కదం తొక్కిందని తెలిపారు . మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యువజన,విద్యార్థి విభాగాల ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు .

# ఆటల్లోనూ అదరగొట్టిన లిటిల్ జీనియస్ విద్యార్థి

## ఆటియా పాటియాలో రాష్ట్రస్థాయికి ఎంపిక

**ప్రజాపక్షం/కోరుట్ల :** చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థి కిరణ్ కుమార్ తన సత్తా చాటాడు. కోరుట్ల పట్టణంలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీల్లో పాల్గొన్న కిరణ్ కుమార్ ఒకే సమయంలో రెండు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి రెండు స్థాయిలకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.జిల్లా స్థాయి సెలక్షన్ పోటీల్లో నిర్వహించిన ఆటియా పాటియా విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టులో కిరణ్ కుమార్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. పోటీ అంతటా చురుకుదనం,సమన్వయం, పట్టుదలతో ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ఆటియా పాటియా విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు కిరణ్ కుమార్ ఎంపికయ్యాడు.అదేవిధంగా జగిత్యాల పట్టణంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లోనూ కిరణ్ కుమార్ తన ప్రతిభను ప్రదర్శించాడు.ప్రథమ స్థానంలో నిలిచిన జట్టులో చోటు సంపాదించి, తదుపరి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఒకే రోజు రెండు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి రెండు విభిన్న స్థాయిల్లో ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ కిరణ్ కుమార్‌ను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా సక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కిరణ్ కుమార్ తన ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రదర్శన కనబరచాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, కోరుట్ల పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కిరణ్ కుమార్ సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున నిరంతరం ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యారాణి, పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సంగ మహేష్, అనసూర్య తదితరులు పాల్గొని కిరణ్ కుమార్‌ను అభినందించారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన కిరణ్‌కుమార్‌కుపాఠశాలసిబ్బందిశుభాకాంక్షలుతెలిపారు.

# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని బతికపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలుసాని రవి గౌడ్, విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గడ్డం మధు కుటుంబాలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కిషన్ గౌడ్, వార్డు సభ్యులు బాలుసాని శ్రీనివాస్ గౌడ్,షేక్ షకీల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మడిగేల తిరుపతి ముదిరాజ్,బాలుసాని లక్ష్మణ్ గౌడ్, బాలసాని గంగాధర్ గౌడ్,బాలుసాని మల్లేశం గౌడ్,పోచంపల్లి రవి,మడిగేల మనోహర్, క్యాస గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ వార్షిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం / కరీం-నగర్ రూరల్ :** ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 109వ వార్షిక సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శాతవాహన విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య యు. ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి.సతీష్ కుమార్‌తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సురేశ్ లాల్ మాట్లాడుతూ 2026 డిసెంబర్ 27, 28, 29 తేదీలలో కాకతీయ విశ్వ విద్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో పాల్గొనేవారు ఐఈఏ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అక్టోబర్ 25 చివరి తేదీ కాగా వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను అక్టోబర్ 5 లోగా సమర్పించాలని అన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పరిశోధన వ్యాసాలను అక్టోబర్ 30 లోగా పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ, శాతవాహన విశ్వ విద్యాలయాల అర్థ శాస్త్ర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో విశాల్ మార్ట్ ప్రారంభం

**ప్రజాపక్షం / జమ్మికుంట :** పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మార్ట్‌ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కాకతీయ విద్యా సంస్థల అధినేత సుధాకర్ రావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు మరింత సౌకర్యం కలగడంతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని విశాల్ మార్ట్ నిర్వాహకులకు సూచించారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో వ్యాపార వర్గాల సహకారం ఎంతో అవసరమని స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌పల్లి ఏసీపీ సంపత్ రావు, న్యాయవాది నూతల శ్రీనివాస్, రవీందర్ రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ వద్దు.. ఎన్నికలే ముద్దు

## విండో చైర్మన్ అంకాతి రాజన్న

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సహకార పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం విండో చైర్మన్ అంకతి రాజన్న ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఇటీవల విండో చైర్మన్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం నామినేటెడ్ విధానంలో పదవులను భర్తీ చేయాలని యోచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నామినేటెడ్ పదవులు వద్దు.. ఎన్నికలే ముద్దు అని స్పష్టం చేస్తూ ప్రభుత్వం పునరాలోచించి సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అంకాతి రాజన్న డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు రాజారెడ్డి, బి.భాస్కర్, బావయి సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పే రివిజన్ కమిటీ తదుపరి గడువు పొడిగింపు తగదు

ఎం ఎ హమీద్ టిఎన్‌జిఒ రాష్ట్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పే రివిజన్ కమిటీ గడువు పొడిగింపు తగదని టీఎన్జీవో రాష్ట్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఎంఏ హమీద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులకు మరియు పెన్షనర్లకు పి ఆర్ సి అమలు చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు నం. 159, 2023 సంవత్సరంలో పే రివిజన్ కమిటీని నియమించి 6 నెలలలో కమిషన్ రిపోర్టు సమర్పించుటకు ఉత్తర్వులు జారీ చేసిందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పే రివిజన్ కమిటీ రిపోర్టు తీసుకోకుండా, ఇప్పటి వరకు పి ఆర్ సి కమిటీ తుది గడువును ఐదు (5) సార్లు పొడిగించడం జరిగిందని,నేటికి పి ఆర్ సి కమిటీ వేసి (3) సంవత్సరాల సుదీర్ఘ కాలం పూర్తయిన సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లలో ఉన్న ఉత్కంఠ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి నివేదిక తీసుకుంటుందా, లేక పి ఆర్ సి తదుపరి గడువు పొడిగింపు తగదని,ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లలో ఉన్న అనుమానానికి ప్రధాన కారణం గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గత నెలలో హైదరాబాద్ లో జరిగిన ఒక ఉద్యోగుల బహిరంగ సభలో చేసిన ప్రసంగమేనని, ఇప్పటివరకు ప్రభుత్వం పి.ఆర్.సి, డి.ఎలు, ఓ.పి.ఎస్, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఇవ్వడం లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్లు అసహనంతో ఉన్నారని, ప్రభుత్వం తదుపరి పి.ఆర్.సి గడువును పెంచకుండ పి.ఆర్.సి నివేదికను వెంటనే తెప్పించుకొని తేదీ 01102026 రోజున జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదించాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,హెల్త్ కార్డులు అన్ని ఎంపానెల్ హాస్పిటల్ లలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీవాణి కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వాణి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను, బంధువులకు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని తెలిపారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో ఉంటూ, తెలియని వారికి ఓటిపి, కార్డు వివరాలు చెప్పకూడదు అని తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమం శ్రీవాణి కళాశాలలో ఏర్పాటు చేసినందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్,అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడే నిర్బంధం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రాజన్నసిరిసిల్లా ,వేములవాడ సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నేతలను.నాయకులను ముందస్తుగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎల్లారెడ్డిపేట పోలీసు స్టేషన్‌కు తరలించారు.అక్కడి గంభీరావుపేట పోలీసు స్టేషన్ కు తరలించారు.బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్యను ఆయన నివాసంలోనే గృహనిర్బంధం చేశారు.మాజీ జడ్పీటీసీ చీటిలక్ష్మణరావు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.పలు గ్రామల ఆర్ఎస్ సర్పంచులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు .పలు సమస్యలను ప్రభుత్వానికి చెప్పుకునే అవకాశం ఇవ్వనప్పుడు,ప్రశ్నిస్తే కేసులు చేయడం ఎంతవరకు సబబు అన్నారు.

## జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌లో హిమవర్షిణికి ద్వితీయ స్థానం




**ప్రజాపక్షం /పెగడపల్లి :** జగిత్యాల ఐడిఓసి ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ పోటీల్లో పెగడపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని కె. హిమవర్షిణి ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ చాటింది.ఈ అద్భుత విజయానికి గాను హిమవర్షిణికి పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ పోటీల్లో హిమవర్షిణి సభా నిర్వహణ, ప్రశ్నలు అడగడం, సమాధానాలు ఇవ్వడం, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించడంలో అద్భుత ప్రతిభ కనబరిచి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా హిమవర్షిణి మాట్లాడుతూ.. తన విజయానికి ప్రత్యేక ప్రోత్సాహం,మార్గదర్శకత్వం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డితో పాటు, తనకు శిక్షణ ఇచ్చి ఎంతగానో కృషి చేసిన సోషల్ ఉపాధ్యాయులు అంజనేయులు, సుధాకర్, సంధ్యారాణి, చంద్రలేఖలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

## మోడల్ స్కూల్ విద్యార్థినిల ప్రతిభ

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నగరపాలక లింగాపూర్ మోడల్ స్కూల్ ఇంటర్ ద్వితీయ విద్యార్థిని బుధుగు అల్ఫియా సుల్తానాబాద్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ 300, 1,500 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం గెలుపొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు జి.క్షేత్ర, డి.వైష్ణవిలు గోదావరిఖని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిరిసిల్లలో జరిగే టోర్నీకి ఎంపికయ్యారు. విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్‌టిపిసి ఈ.డి.కి ఘనంగా వీడ్కోలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** నాలుగు దశాబ్దాలపాటు ఎన్‌టిపిసిలో అంకితభావంతో సేవలందించిన ఈ.డి.(ఆర్‌అండ్‌టి) చందన్ కుమార్ సమంత బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఈ.డి.తోపాటు ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటి మేనేజర్ రమేష్ రౌతు, ఇంజనీర్ పోగుల స్వామిలకు అధికారులు, ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ.డి. సమంత సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, ఆయన నాయకత్వం, అనుభవం సంస్థకు ఎంతో విలువైనదని అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా పీటీఎస్‌లోని అంబేద్కర్ పార్క్‌లో మొక్కలు నాటారు. అనంతరం హెచ్‌ఆర్ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారుల సేవలను కొనియాడుతూ అభినందించారు. వారి ముందున్న జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా, సంతృప్తికరంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదకర బావి పూడ్చివేత

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుంచి గోదూరు వెళ్లే రహదారి వెంబడి పంచముఖి హనుమాన్ ఆలయ సమీపంలోని ప్రమాదకర పురాతన బావిని సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ ఆధ్వర్యంలోని పాలకవర్గం బుధవారం పూడ్చివేయించింది.ప్రయాణికులు, గ్రామస్తులకు ప్రమాదం లేకుండా బావిని పూడ్చి ప్రమాద నివారణ చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాకేష్,జలంధర్,నాయకులు బొమ్మెన గణేష్,పాల్గొన్నారు.

# వరి సాగు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో సాగు చేస్తున్న వరి పంటలను మండల వ్యవసాయ అధికారి జే. అనుష బుధవారం పరిశీలించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, సుడిదోమ ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. పంటల పరిశీలన అనంతరం తెగుళ్ల లక్షణాలు,వాటి నివారణోపాయాలను రైతులకు వివరించారు.బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు – నివారణఈ తెగులు సోకినప్పుడు వరి ఆకులు పైభాగం నుండి కింది భాగం వరకు అల మాదిరిగా పసుపు రంగులోకి మారి ఎండిపోతాయి.

**నివారణ చర్యలు :** తెగులు నివారణకు లీటర్ నీటికి 0.2 గ్రాముల ప్లాంటోమైసిన్ కలిపి పంటపై పిచికారీ చేయాలి. సుడిదోమ ఉధృతి – నివారణ సుడిదోమలు మొక్కల మొదళ్ల వద్ద చేరి రసం పీల్చడం వల్ల పంట ఎండిపోతుంది. పొలంలో అక్కడక్కడా సుడులుగా వరి పంట ఎండిపోయినట్లు కనిపిస్తుంది.లీటర్ నీటికి డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్, ఎతిప్రోల్ 0.25 గ్రాములు కలిపి, మందు ఖచ్చితంగా పైరు మొదళ్ల వద్ద పడేలా పిచికారీ చేయాలి.రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా గమనిస్తూ ఉండాలని, తెగుళ్లు లేదా పురుగుల ఉనికిని గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన సలహాలు పొందాలని ఎంఏఓ అనుష కోరారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. శశిధర్ తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కుల, మతాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సత్యశోధక్ సమాజ్ 153వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్‌టిపిసి పార్టీ కార్యాలయం వద్ద సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా ఆధ్వర్యంలో కుల నిర్మూలన సభ బుధవారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కులమతాల పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. అనంతరం కులాంతర వివాహం చేసుకున్న జంటలను సన్మానించారు.

## సిరిసిల్లా బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రాజన్నసిరిసిల్లా జిల్లాకు ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్నందుకు భారి ఎత్తున్న కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున్న వందల సంఖ్యలో జనసమీకరణ చేశారు.సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్‌నాయకులు,మహిళాసంఘాల నుండి సైతం సభను విజయవంతం చేయడానికి వెళ్ళారు.మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బస్సు సౌకర్యం కల్పించి జనాలను సిరిసిల్లా కు మళ్ళించారు.ఇరుగ్రామాల ప్రజలు సాయంత్రం సభ కావడంతో కాస్త జనం పలుచ బడినట్లైంది.

# ముగిసిన కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

కబడ్డీ విజేత ఆర్జీ 1అండ్ 2 ఏరియా జట్టు
బాల్ బ్యాడ్మింటన్ విజేత బెల్లంపల్లి అండ్ మందమర్రి ఏరియా జట్టు




**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ పోటీలలో భాగంగా బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమనీ, కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు.ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈ పోటీలబెల్లంపల్లిమందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం 1,2, రామగుండం 3భూపాలపల్లి, మణుగూరుఇల్లందు, కార్పోరేట్‌కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ ఎ.ఉదయ భాస్కర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, కార్పోరేట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఫాస్ట్ నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ర సదానందం ఇతర అధికారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు,సీనియర్ క్రీడాకారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు నిరంతర విద్యుత్ సరఫరా

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గోదావరి పుష్కరాలు–2027ను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు విద్యుత్ అంతరాయం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని గోదావరి పుష్కర ఘాట్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పుష్కరాల సమయంలో భక్తులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా పరిస్థితి, మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు.అనంతరం దుబ్బపల్లిలో ఇటీవల ఛార్జ్ చేసిన ఎస్ హెచ్‌జీ సోలార్ ప్లాంట్‌ను సీఎండీ పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి, ప్లాంట్ పనితీరు, గ్రిడ్ అనుసంధానం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.పరిశీలనలో పెద్దపల్లి ఎస్ఇ (ఆపరేషన్స్) వడ్లకొండ గంగాధర్,మంథని డిఇ, ప్రభాకర్, ఎడిఇ,ఎఇ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ‘ఎలనినో’తో రాష్ట్ర రైతాంగం అతలాకుతలం!

## ఎంపి ఈటల రాజేందర్



ప్రజాపక్షం/గోదావరిఖని : రాష్ట్రంలో వర్షాలు కురవక, ‘ఎలనినో’ ప్రభావంతో రైతాంగం అతలాకుతలం అవుతుందని, తక్షణం గోదావరిని నుంచి ఎత్తిపోతలు చేపట్టి రైతులను ఆదుకోవాలని బీజేపీ పార్టీ నాయకులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ఎన్‌టిపిసి కృష్ణానగర్‌లోని ప్రముఖ వ్యాపారి వేణుగోపాల్ మలాని నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆయన హాజ రయ్యారు. ఈ సందర్భంగా వేణు మలాని కుటుంబస భ్యులు, బంధువులు, వ్యాపార ప్రముఖులు ఎంపీకి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ విలేఖరు లతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులు సాగునీటి కొరత కుతోడు కరెంటు కోతలతో గోసపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తుందన్నారు. పంటలు ఎండిపోయి, మోటార్లు కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నార న్నారు. రాజకీయ డ్రామాలను పక్కన బెట్టి రైతులను ఆదుకో వాలని లేదా వారి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హైదరాబాద్‌లో భూ కబ్జాలు, భూములపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. సింగరేణిలో రక్షణ చర్యలను సక్రమంగా పాటించకుండా బొగ్గు ఉత్పత్తి కోసం కార్మికు లను ఒత్తిడికి గురిచేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న రన్నారు. గతంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి వాటిని మరిచింద న్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చాక తమ పదవులను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారని ఆరోపిం చారు. రాజకీయాలను పక్కన బెట్టి సింగరేణి కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చలో సిరిసిల్ల.. సిఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాపక్షం /పెగడపల్లి : తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న సిరిసిల్ల బహిరంగ సభకు పెగడపల్లి మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతిని ధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు భారీగా తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరు పతి,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,జెండా ఊపి వాహనాలను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

# పశువులు, గొర్రెలు, మేకలకు బీమా కల్పించడం హర్షణీయం

ప్రజాపక్షం/రామగిరి : ఈ బీమా పథకం అమలు వల్ల గొర్రెలు, మేకలు, పాడి పశువు ల పెంపకందారులకు ఎంతో ప్రయోజనం క లుగుతుందని ఆయన తెలిపారు. పశుపోష కులు ఈ బీమా పథకాన్ని సద్వినియోగం చే సుకోవాలని కోరారు.ప్రస్తుతం బీమా ప్రీమి యంలో 15 శాతం,కనీసంగా రూ.13లను లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉండగా,మిగతా 85 శాతం ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు భరిస్తాయని తెలిపారు. దీనివల్ల జీ వాల విలువను బట్టి రూ.3,000 నుంచి రూ .15,000 వరకు బీమా రక్షణ పొందే అవ కాశం ఉంటుందని పేర్కొన్నారు.గొర్రెలు, మేకలు విషపూరితమైన ఆహారం తీసుకోవ డం, వివిధ రకాల వ్యాధుల బారిన పడటం తదితర కారణాలతో మృతి చెందడంతో పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నా రని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీమా సౌకర్యం పశుపోషకులకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వాలు కూడా పశుపోషకుల సంక్షేమం కోసం పలు పథకాలు తీసుకువచ్చినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయోజనం అందలేదని పేర్కొ న్నారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశుపోషకులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి బీమా సౌకర్యం కల్పిం చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ బీమా సౌకర్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పశుసంవ ర్ధక శాఖ కార్పొరేషన్ చైర్మన్ సరితమ్మలకు మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలి పారుతెలిపారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

ప్రజాపక్షం/రామగిరి : బుధవారం ఓసిపి2 ఉపరితల గని నందు టాటా హిటాచీ కంపెనీ కి చెందిన సుమారు 56 లక్షల 07వేల విలువ గల 1.0 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్నీ రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారు లకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగు లను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థా యిలో వినియోగిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించు కోవాలని, యంత్రములో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమా దాలు నివారించాలని కోరారు.యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియ మాలు పాటించడంలో అలసత్వం వహించవద్దని తెలి పారు.అలాగే సీనియర్ ఉద్యోగులు, జూనియర్ ఉద్యోగు లకు పని విషయంలో తమకున్న అనుభవాలు,నైపుణ్యాన్ని తెలియజేస్తూ, మెలుకువలు నేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సతీష్ చక్రవర్తి,మేనేజర్ భరత్ కుమార్,టాటా హిటాచీ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ అవగాహన సదస్సు



ప్రజాపక్షం/జమ్మికుంట: భారతీయ జనతా పార్టీ ఒ బిసిమోర్చా ఆధ్వ ర్యంలో బుధవారం జమ్మికుంట పట్ట ణ ంలో శంకర్ నందన గార్డెన్‌లో బిజె పి ఒబిసిమోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకు ల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సద స్సు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక శతరంజీ (నేతన్న ల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావే శం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు బిజెపి ఒ బిసిమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీం నగర్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలు హాజరై దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పిఎం విశ్వకర్మ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ, రాయితీ రుణాల వివరాలను లబ్ధిదార లకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**చేనేత కార్మికుల సమస్యల పరిశీలన**

జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శత రంజి చేనేత కార్మికుల పని ప్రదేశా లను సందర్శించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. నేత న్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత గిట్టుబాటు ధరల సమస్యతోపాటు జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోల కాని రాజు, బిజెపి ఒబిసిమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీం నగర్ జోనల్ ఇంచార్జి కందికట్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయగణపతి, కౌన్సిలర్లు శ్రీలం శ్రీనివాస్, తూర్పాటి చందనశంకర్, గుర్రం కావ్యపరశురాములు, సర్పంచ్ కేవిడ కుమార్ స్వామి ఒబిసిమోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్ కడర్ల రతన్ కుమార్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ముందడుగు

ప్రజాపక్షం /కోరుట్ల : పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. విధి నిర్వహణలో కార్మికులు ఎదు ర్కొనే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు.దేశవ్యా ప్తంగా స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంలో భా గంగా కోరుట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కొరకు ప్రత్యేకంగా సఫాయి మిత్ర సురక్ష ఏవం సమ్మాన్ శివిర్ (ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం) నిర్వహించారు.కోరుట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాహెద్ ఉల్ అహద్,మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరంలో పట్టణ పారిశుద్ధ్య కార్మికులకు (సఫాయి మిత్రలకు) నిపుణు లైన వైద్య బృందం చేత పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్) నిర్వహించి, వారికి అవసరమైన మందు లను ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం కార్మికుల విధి నిర్వహణలో భద్రత మరియు రక్షణ కొరకు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్,పలు వార్డు కౌన్సిలర్లు వారి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులందరికీ పి.పి.ఇ (PPE) కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ, కోరుట్ల పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారి శుద్ధ్య కార్మికుల ఆరోగ్యం మరియు రక్షణే ధ్యేయంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రక్షణ కిట్లను (PPE Kits) ధరించాలని, ఆరోగ్య విషయా లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కమిష నర్ రాఘవేంద్ర మాట్లాడుతూ,ప్రతి ఒక్క కార్మికుడు ఈ వైద్య శిబిరాన్ని మరియు రక్షణ పరికరాలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోర్తాడ్ లక్ష్మణ్, వసీ ఉర్ రెహమాన్,మోసిన్,తిరు మల వాసు,తోట ఆంజనేయులు,సొగ్రాభి,అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలి వైద్యానికి రూ.1.25 లక్షల విరాళాలు

ప్రజాపక్షం/ధర్మపురి : వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న నిరుపేద వృద్ధురాలి వైద్య ఖర్చుల కోసం దాతలు రూ.1.25 లక్షలు విరాళంగా అందించారు. ధర్మపురి పట్టణంలోని ఇంది రమ్మ కాలనీకి చెందిన గునిశెట్టి పద్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఇటీవల ఆమె పాదానికి ఇన్ఫెక్షన్ సోకడంతో శస్త్రచికిత్స చేయాల్సి ఉందని వైద్యులు సూచించారు. అదేవిధంగా కిడ్నీ, గాల్‌బ్లాడర్ సమస్యలతోనూ ఆమె బాధపడు తోంది.వృద్ధురాలి దీన పరిస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణుకుంట రమేష్ సెప్టెంబర్ 3న ఫేస్‌బు క్‌లో పోస్టు చేసి వైద్య ఖర్చుల కోసం దాతలు సహాయం చేయాలని కోరారు. స్పందించిన ఎన్నారై మిత్రులు,ఇతర దాతలు పద్మ బ్యాంకు ఖాతాలో మొత్తం రూ.1.25 లక్షలు జమ చేశారు.అందిన విరాళాల్లో రూ.60 వేలను కాలి పాదం శస్త్రచికిత్సకు ఖర్చు చేశారు. మిగిలిన రూ.65 వేల మొత్తాన్ని తదుపరి వైద్య ఖర్చుల కోసం ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి చేతుల మీదుగా పద్మకు అందజే శారు.ఈ సందర్భంగా ఆపదలో ఉన్న నిరుపేద వృద్ధురాలికి స్పందించి ఆర్థిక సహాయం అందించిన దాతలకు పలువురు అభి నందనలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పలువురు కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించారు. ఇటీవలే రాపెల్లి సంజయ్, సురేష్ల తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను,బీఆర్ఎస్ కార్యకర్త కోలాకాని వెంకట్ వదిన ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్, నాయకులు కంఠం రమేష్, చిన్నా రెడ్డి,గుంటి దేవయ్య,తదితరులు ఉన్నారు.

# సింగరేణి యాజమాన్యానికి కళాకారుల కృతజ్ఞతలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలు అందించాలని చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన సింగరేణి యాజమాన్యానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆర్జీ1 ఏరియా కల్చరల్ కెప్టెన్ పొన్నాల శంకర్, సీనియర్ కళాకారులు చీకటి అంజయ్య మరియు ఆర్జీ వన్ ఏరియా లోని కళాకారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి సంస్థలోని కళాకారుల ప్రతిభను గుర్తించి, వారి కళా ప్రదర్శనలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సి ంగరేణి యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయ మని వారు అన్నారు. సింగరేణి కళాకారులకు అవసరమైన సంగీ త వాయిద్య పరికరాల కొనుగోలు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయి ంచి, అన్ని ఏరియాల్లోని కళాకారులకు వాయిద్య పరికరాలను అ ందజేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవడం అభినందన లు తెలుపుతున్నాం అని వారు పేర్కొన్నారు. సింగరేణి లో పని చే స్తున్న కళాకారుల సమస్యలను సెప్టెంబర్ 17 న వినతి పత్రం ద్వా రా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, సి అండ్ ఎండి స్థాయి నుంచి జి.ఎం స్థాయి వరకు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అ ందజేసి, కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలు అందించాల ని కోరడం జరిగిందని, ఈ కృషికి మంచి స్పందన లభించి ప్ర స్తుతం అన్ని ఏరియాల్లో వాయిద్య పరికరాలు అందించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలి పారు.ఇట్టి విషయం లో గుర్తింపు సంఘమైన ఏఐటియుసి తరపు న కళాకారుల సమస్యల పరిష్కారం కోసం మరియు సంగీత వా యిద్య పరికరాల కోసం కృషి చేసిన అధ్యక్షులు వాసిరెడ్డి సీతారా మయ్య ,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు కళాకారుల తరఫున హృదయపూర్వక కళాభివందనాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ సింగరే ణిలో సాంస్కృతిక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా అందరి సహకారం కొనసాగాలని కోరుకుంటున్నామని వారు పేర్కొ న్నారు.కళాకారుల ఐక్యత కళల అభివృద్ధి సింగరేణి సాంస్కృతిక వైభవం అనే నినాదంతో ముందుకు సాగాలని వారు కోరారు.

## బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షుడిగా కలిగోట ప్రశాంత్



ప్రజాపక్షం/ఆ-ర్మూర్: బీజేవైయం సీనియర్ నాయకుడు కలిగోట ప్రశాంత్ జిల్లా బీజేవైయం ఉపాధ్యక్షునిగా నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకముంచి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ బీజేవైయంను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. యువతను పార్టీ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్సపల్లి ఆర్‌ఒబికి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే

### ఎంపి ధర్మపురి అరవింద్

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఆర్సపల్లి ఆర్‌ఓబికి 100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులేనని, భూపతిరెడ్డి ఎవరి చెవుల్లో పువ్వు పెడ్తున్నావ? అని జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్‌తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ చేసిన 48 72 గంటల్లో కేంద్రం నుంచి విడుదల అవుతున్నాయన్నారు. నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులేనని, బిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు బిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను పలుమార్లు నేను కోరానన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకోవాలో మాకు తెలుసు మాకు సలహాలు అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని సూచించారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిపాలన అనుమతులు వెంటనే ఇప్పించాలని కోరారు. అనుమతులు ఇవ్వకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరుబాట చేపడుతాం మాధవనగర్ ఆర్‌ఓబి పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## శ్రీరాంపూర్‌లో రెండు రోజుల క్రికెట్ పోటీలు

### జిఎం మునిగంటి శ్రీనివాస్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ విభాగ క్రీడా పోటీల్లో భాగంగా శని, ఆదివారాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో ఉదయం 8 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఇందులో ఆర్కే7, ఎస్ఆర్‌పి, ఆర్‌కె5, అదర్స్ పేరిట నాలుగు గ్రూపులుగా జట్లు తలపడనున్నాయని వెల్లడించారు.

## కార్మికుల సొంతింటి కల సాధనకు పోరాటం

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికుల సొంతింటి కలతో పాటు వారి హక్కుల సాధనకు సిఐటియు నిరంతరం పోరాడుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పి3 గని వద్ద గోదారి భాగ్యరాజు ఆధ్వర్యంలో నూతన పిట్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో చేరిన యువ కార్మికులకు ఆయన కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న యువ కార్మికులకు వారి చదువుకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. క్లర్క్, ఎస్ అండ్ పిసి వంటి అంతర్గత పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు జరపాలన్నారు. గత 14 ఏళ్లుగా పెండింగులో ఉన్న ఎస్ అండ్ పిసి పోస్టులను అర్హులైన యువ కార్మికులు, మహిళా కార్మికులతో భర్తీ చేయాలని కోరారు. చదువుకు తగిన పని దక్కకపోవడం వల్లే గైర్హాజరు పెరుగుతోందని, కౌన్సెలింగ్ సమయంలో కారణాలు గుర్తించి సరైన బాధ్యతలు అప్పగిస్తే సంస్థ అభివృద్ధికి మరింత దోహదపడతారని తెలిపారు. నూతన కమిటీ పిట్ కార్యదర్శిగా సాయిల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఆషాడం రమేష్, మైన్ ఇన్‌చార్జిగా ఇత్తినేని వెంకటేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా మాదాసు విజయ్, దొంతుల సాయి, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా చీకట్ల సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.రాజేందర్, గుల్సన్ కుమార్, తోట విజయ్, ఏ రిలే ఇన్‌చార్జిగా వెంగళ శ్రీనివాసు ఎన్నికయ్యారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ వి.రాములు



ప్రజాపక్షం / దండేపల్లి : ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన విచారణల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి రెండు రోజుల్లో స్పష్టమైన పురోగతి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు అధికారులను ఆదేశించారు. బుధవారం దండేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాబైనామా, భూభారతి పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డుల ప్రకారం నిబంధనలకు లోబడి పరిష్కరించాలన్నారు. మీసేవా ధ్రువపత్రాల జారీని ప్రాధాన్యతా క్రమంలో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు జన్నారం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు రెండ్లగూడలోని సర్వే నంబర్లు 160, 161 పరిధిలోని అల్లం వారి కుంట సమస్యపై కలెక్టరేట్ సూపరింటెండెంట్, నీటిపారుదల శాఖ ఏఇతో కలిసి విచారణ జరిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని తదుపరి చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎఎస్ఐ సంజీవ్ కుమార్ పాల్‌కు ఘన వీడ్కోలు



ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : పోలీస్ శాఖకు ఏఎస్ఐ సంజీవ్ కుమార్ పాల్ అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని జిల్లా ఎస్పి నితికా పంత్ కొనియాడారు. పోలీస్ శాఖలో 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1990 బ్యాచ్‌కు చెందిన సంజీవ్ కుమార్ పాల్ ప్రస్తుతం సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారని తెలిపారు. తన సర్వీస్ కాలంలో అప్పగించిన బాధ్యతలను ఆయన ఎంతో సమర్థవంతంగా నిర్వర్తించారని ప్రశంసించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, సంజీవ్ కుమార్ పాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్‌సి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు సతీష్

ప్రజాపక్షం / జైపూర్ : మండలంలోని ఎస్‌సి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం విశేషంగా కృషి చేస్తానని జైపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ నూతన మండల అధ్యక్షుడు కాసిపేట సతీష్ పేర్కొన్నారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆయనను మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ పటిష్టతకు పాటుపడతానని చెప్పారు. ప్రస్తుతం జైపూర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న ఆయన సోషల్ మీడియా వారియర్లను సమన్వయం చేస్తూ పార్టీకి అండగా నిలుస్తున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోషకాహారంతోనే తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

ప్రజాపక్షం / మంచిర్యాల : గర్భిణులు, బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్‌లో నిర్వహించిన పోషణ మాసం వేడుకల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, కార్పొరేటర్ శ్రీలక్ష్మితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సిడిపిఓ విష్ణుప్రియ, సూపర్ వైజర్ జ్యోతి, బిసి సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

### మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



ప్రజాపక్షం/నేరడిగొండ: మండలంలోని మాదాపూర్, గుత్పల, నేరడిగొండ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. మండల కన్వీనర్ బానోతు వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, బోథ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొని, కొత్తగా చేరిన నాయకులు, యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో అనుబంధాన్ని పెంచుకుంటూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పటేళ్లు, పెద్దలు, అయూబ్, ఆత్రం రఘునాథ్, టీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిఆర్‌టియు నూతన మండల కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/నేరడిగొండ: తెలంగాణ పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్ సింగ్, ప్రధాన కార్యదర్శి నర్రా నరేందర్ యాదవ్ సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా రాథోడ్ శ్రీనివాస్, ప్రధాన ఆర్థిక కార్యదర్శులుగా జాదవ్ అంబారావు, తాళ్ల పవన్, గౌరవాధ్యక్షులు, సలహాదారులుగా ఆర్. ప్రకాష్, మడావి బాపురావు, మహిళా విభాగం ప్రతినిధిగా కే. లీలావతి ఎన్నికయ్యారు. సభ్యులుగా పవార్ వినోద్ కుమార్, ఆర్.ధనరాజ్, ఆర్. విఠల్, రత్నపాల్, గుణవంతురావు, చంద్రశేఖర్, జి.మనోజ్ కుమార్, బి.చంద్రశేఖర్, శిడం ఈశ్వర్, అక్షయ, అశ్విని, అర్జున్, శ్రీరామ్, పి.ఆర్.ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కోరుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెవైఎం జిల్లా ప్రధాన.. కార్యదర్శిగా అజిగిరి రాకేష్



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజిగిరి రాకేష్‌ను బిజెవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ నియమించారు. బుధవారం భారతీయ జన తా యువమోర్చా జిల్లా నూతన కార్యవర్గాన్ని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ ప్రకటించారు. అజిగిరి రాకేష్ గతంలో పది సంవత్సరాల పాటు ఏబివిపి లో కళాశాల అధ్యక్షుడి నుండి రాష్ట్ర సం యుక్త కార్యదర్శి వరకు పనిచేశారు. తనపై నమ్మకంతో బిజెవైఎం ఇందూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎంపి ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్యేపైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారిలకు ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందచేస్తుందని జక్రాన్‌పల్లి మండలం బాలనగర్ గ్రామ సర్పంచ్ కొమిరె రాజు అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం బాలానగర్ గ్రామంలో గ్రామ పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ కొమిరె రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులను అందచేస్తుందన్నారు.

## ఆర్ఎంపిల గుర్తింపుకై ప్రభుత్వం చొరవ చూపాలి

### నిర్మల్ జిల్లా బాధ్యుడు మోహన్



**ప్రజాపక్షం/భైంసా :** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి పి.ఎం.పిల గుర్తింపుకై ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని ఆర్ఎంపి అసోసియేషన్ నిర్మల్ జిల్లా బాధ్యులు ఆశమొల్ల మోహన్ తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు, రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తమ మేనిఫెస్టోలో ఆర్ఎంపిలకు శిక్షణ ఇచ్చి గుర్తింపునిస్తానని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు, శిక్షణను వాటి ఉంచి ఆర్ఎంపీల ప్రథమ చికిత్స కేంద్రాలపై అధికారులు దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు, గ్రామీణ పేద ప్రజల పక్షాన నిలుస్తున్న ఆర్ఎంపీలను అనగదొక్కే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సూచించారు, ప్రభుత్వ నిబంధనలను ప్రకారం నడుచుకుంటున్న ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు తక్షణమే గుర్తింపునిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## నలుగురు సస్పెక్ట్ షీటర్ల బైండోవర్

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తు చర్యలు

### బోథ్ ఎస్ఐ వి.పురుషోత్తం

**ప్రజాపక్షం/బోథ్ :** ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రజలు భయాందోళనలకు గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్‌లు నిర్వహిస్తున్నట్లు బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం తెలిపారు.అందులో భాగంగా బుధవారం బోథ్ ఎమ్మార్వో సుభాష్ చందర్ వద్ద నలుగురు సస్పెక్ట్ షీటర్లను బైండోవర్ చేశారు. ఇకపై నేరాలకు పాల్పడకుండా,ఒకవేళ నేరాలకు పాల్పడినట్లయితే రూ.1 లక్ష జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించే నిబంధనలతో బైండోవర్ నిర్వహించారు.ఇప్పటివరకు బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 12 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## వినాయక సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ :** పట్టణంలోని వినాయక సాగర్ చెరువు పర్యావరణ పరిరక్షణకు జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి చెరువును కాపాడాలని స్విమ్మింగ్ కుటుంబ సభ్యులు కోరారు.చెరువు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి నాణ్యతను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బుధవారం వినాయక సాగర్ వద్ద స్విమ్మింగ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ రమణ, గుమ్ముల అశోక్ మాట్లాడుతూ.. వినాయక సాగర్ చెరువు నగరానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన జలవనరుగా ఉందని, దీని పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

## నగర్ గ్రామంలో మిలన్ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని నగర్ గ్రామంలో బుధవారం రోజున సిడిపిఓ మీనా మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు అంగన్ మిలన్ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా ఇన్చార్జ్ నల్లుల గీత మహిళా మోర్చా సరస్వతి కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా సిడిపిఓ మీనా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పై అవగాహన చేయడం జరిగిందని అంగన్వాడి విద్యార్థుల పౌష్టిక ఆహారం ,పిల్లలు పౌష్టికంగా పెరగడం ఎదగడం విద్యార్థులు చదువు పై దృష్టి సారించడం పై అవగాహన చేశారు.మహిళా మోర్చా ఇంచార్జ్ సంగీత ,సరస్వతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం గుడ్లు,పాలు,తదితర పౌష్టికాహారం బాలలకు అందజేయాలని మంచి భోజనంతో పాటు చదువు మంచి చదువు అందించాలని కోరారు కార్యక్రమం అనంతరం సిడిపిఓ మీ నా కు మరియు మహిళా మోర్చా మహిళా నాయకులు సంగీత మరియు సరస్వతికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**ప్రజా పక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో విద్యార్థులకు దంత వైద్యులు సమగ్ర దంత పరీక్షలు నిర్వహించారు.దంత సమస్యలు,నోటి పరిశుభ్రత పాటించాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు మరియు పొగాకు, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.పరీక్షల అనంతరం విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు డా. నితీష్ రాజ్, డా.యోగితా మహాజన్, డా. భాగ్యలక్ష్మి పాల్గొని విద్యార్థులకు తమ సేవలను అందించారు.అనంతరం కళాశాల తరపున ముగ్గురు వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఆనందం,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ క్యాతం సంతోష్ రెడ్డి, అధ్యాపకులు సరిత,శ్రీ దేవీ,రాజేశ్వర్,హమీద్, మోహన్, రవిందర్,నాగరాజు, శ్రీనివాస్,అజయ్,నాజ్నీన్, రమేష్,నరహరి, సత్యనారాయణ,రఘువీర్,ఆసిఫ్,ఉమేరా,జాకబ్,సుభాష్,మంజూర్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంలో జాప్యం

### కాంగ్రెస్,బిజెపిల నిర్లక్ష్యానికి నిదర్శనం

### ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ధ్వజం

**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను నిర్మించి సిద్ధంగా ఉంచినప్పటికీ, నేటికీ ప్రారంభించకపోవడం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక బీజేపీ ఎమ్మెల్యే తీవ్ర నిర్లక్ష్యం మరియు చేతగానితనానికి నిదర్శనమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ మండిపడ్డారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని సయ్యద్ హైదర్ ఆరోపించారు. అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఇరు పార్టీల నాయకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రజాప్రతినిధులు,అధికారులు వెంటనే రాజకీయాలు పక్కనపెట్టి, నెపాలు చెప్పకుండా క్రిటికల్ కేర్ సెంటర్‌ను ప్రారంభించి పేదలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తక్షణమే సెంటర్‌ను ప్రారంభించకపోతే ప్రజల తరపున ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రధాన స్రవంతిలోకి తేవడమే లక్ష్యం

### నిర్మల్‌లో ఘనంగా సిడబ్ల్యూఎస్ఎన్ తల్లిదండ్రుల అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (సిడబ్ల్యుఎస్ఎస్) తల్లిదండ్రులకు సమగ్ర విద్య ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి నిర్మల్‌లో జిల్లా స్థాయి ఒక్కరోజు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది.జిల్లా విద్యాశాఖాధికారి (ఐడిఓసి) భోజన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సంస్థ (డెఎల్ఎస్ఎ) కార్యదర్శి పోరిక రవీందర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రమేష్ రాథోడ్, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎల్ఎస్ఏ కార్యదర్శి పోరిక రవీందర్ మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు గల పిల్లల హక్కులు, చట్టపరమైన వసతులపై స్పష్టతనిచ్చారు.బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు డెఎల్ఎస్ఎ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లల కోసం అమలు చేస్తున్న పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, వారిలో దాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం డాక్టర్ జగదీష్ వైకల్యానికి గల కారణాలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు మరియు సమాజంలో ఉండాల్సిన సానుకూల వైఖరిపై అవగ్గాహన కల్పించారు.డీఈఓ భోజన్న మాట్లాడుతూ... పిల్లలను ఇళ్లకే పరిమితం చేయకుండా పాఠశాలలకు పంపి సమగ్ర విద్య ద్వారా సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలి. భవిత కేంద్రాలు, స్కాలర్‌షిప్‌లు, సహాయక పరికరాలు మరియు ఇతర సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వామ్యంతో పనిచేసినప్పుడే సమగ్ర విద్య లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.కార్యక్రమంలో విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్ భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న థెరపీ సేవలు, విద్యా ప్రోత్సాహకాల వివరాలను వెల్లడించారు.ఈ సదస్సులో సమగ్ర శిక్షా సిబ్బంది, ఐఈఆర్ పీలు,ప్రత్యేక ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం



**ప్రజాపక్షం / హాజీపూర్ :** శాంతియుతంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటన నేపథ్యంలో మంచిర్యాల జిల్లా యుఎస్ఎఫ్ఐ నాయకులను హాజీపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడని విద్యార్థి నాయకులను నిర్బంధించడం దారుణమన్నారు. ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు స్వస్తి పలికి విద్యార్థి సంఘాల నాయకులతో చర్చలు జరిపి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం



**ప్రజాపక్షం /పెంబి :** మండలంలో ఎంపీవో ఆధ్వర్యంలో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో మురుగు నీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు పనులు చేపట్టారు. పనులను ఎంపీవో ప్రారంభించారు. కార్య క్రమంలో సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ, ఉపసర్పంచ్ రజిత భూమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయితే మురుగు నీటి సమస్యతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని స్థానికులు తెలిపారు.

## కనుగుట్టలో పోషణ మహోత్సవాలు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని కనుగుట్ట గ్రామంలో బుధవారం పోషణ మాసం మహోత్సవం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆకుల అనిత మాట్లాడుతూ బాలింతలకు పిల్లలకు పోషకాహార విలువలు ఎంతో మంచివి అని తెలిపారు.ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎన్.అరుంధతి హెల్పర్ వన్నెల రజిత,వాడు మెంబర్ హేమలత ఆశావర్కర్ జలజ,గర్భిణీ స్త్రీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాసర మండల కేంద్రంలో బిజెపి నాయకుల రాస్తారోకో

**ప్రజా పక్షం/భైంసా :** బాసర మండల బీజేపీ అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్,రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు. జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ పిలుపు మేరకు బాసరలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్ర బీజేపీ నాయకులు.తక్షణమే రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీకి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన బీజేపీ నాయకులు.వద్దురా నయన కాంగ్రెస్ పాలన,సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన బీజేపీ కార్యకర్తలుఈ కార్యక్రమంలో బిజెపి బాసర మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్,ఉపాధ్యక్షులు కొండాపురం గంగాధర్ ,లిఫ్ట్ ఇరిగేషన్ ఛైర్మెన్ పోగుల రాజేశ్వర్,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు బలాపురం మనోహర్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు సుద్ద సాయిబాబా,కిసాన్ మోర్చ జిల్లా నాయకులు దేవునే శంకర్,బిద్దుర్ రమేష్,సాయినాథ్, కొదటి భగవంత్ రావు,యువ మోర్చ ఆఫీస్ జనరల్ సెక్రెటరీ చౌహాన్ గణేష్, తదితరులున్నారు.

## దాసరి కుటుంబాన్ని పరామర్శించిన మధుసూదనాచారి

ప్రజాపక్షం/గణపురం : గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన దాసరి రాజు కుటుంబాన్ని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బుధవారం పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కోళ్ల రవిగౌడ్, మేకల రజిత, కర్రే ప్రవీణ్, బండారి కిరణ్, అల్లూరి శ్రీను, అనిల్, ఓంకార్, తిరుపతి, శ్రీకాంత్, రాజమల్లు, సందీప్, పాల్గొన్నారు.

## పిఎం సూర్యఘర్‌పై మూడు రోజుల అవగాహన శిబిరం

ప్రజాపక్షం/ములుగు : ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్1 నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ములుగు డివిజన్ కార్యాలయంలో సేవా సేతు అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు బి బిక్షపతి ఎస్ఈ ములుగు సర్కిల్, టిజి రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ విక్రేతలు, బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొని రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, బ్యాంక్ రుణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం, పథకం అమలుకు సంబంధించిన అంశాలను వివరిస్తారు. అలాగే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థపై ప్రత్యక్ష ప్రదర్శన, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వెల్ఫేర్ అసోసియేషన్లు, ఆసక్తి ఉన్న ప్రజలు ఈ మూడు రోజుల శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై పిఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## హెచ్ఎం గాంగుకు సన్మానం

ప్రజాపక్షం/గోవిందరావుపేట : మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న గాంగు నాయక్ హనుమకొండ లయన్స్ క్లబ్బులో సన్మానం అందుకున్నారు. ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ విద్యాశాఖ గుర్తింపు అందుకున్న గాంగునాయక్ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధ్యాయులుగా సేవలందించినందుకు గాను హనుమకొండ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సందర్భంగా బుధవారం గాంగునాయక్ పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ తన గురువైన వరదారెడ్డి ఎస్సార్ విద్యా సంస్థల చేతుల మీదుగా సన్మానాన్ని అందుకోవడం.ఈ జన్మకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు ఎన్నో రంగాలలో విశిష్ట సేవలు అందించిన జాబితాలో తన పేరు ఉండడం లయన్స్ క్లబ్ గౌరవం అందుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు ముందు ముందు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తానని అన్నారు.

# వరి విత్తనోత్పత్తిలో మెళకువలు తప్పనిసరి



ప్రజాపక్షం/గణపురం : నాణ్యమైన విత్తనోత్పత్తితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆత్మ 2026–27 సహకారంతో వ్యవసాయశాఖ చెల్పూర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిఏసిఎస్ చెల్పూర్‌లో రైతులు, సభ్యులకు వరిలో విత్తనోత్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పిఏసిఎస్ ద్వారా కేఎన్ఎం 1638 వరి విత్తనోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధృవీకరించిన మూల విత్తనాన్ని ఎంపిక చేసుకుని, కలుపు మొక్కలు, ఇతర వరి రకాల కల్తీ లేకుండా పొలాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. పంటను తరచూ పరిశీలిస్తూ ఇతర రకాల మొక్కలను తొలగించాలని, పురుగు, తెగుళ్లను సమగ్రంగా నివారించాలని చెప్పారు. పుష్పించే దశ, కోతకు ముందు రోగింగ్ నిర్వహించడం ద్వారా జన్యు స్వచ్ఛతను కాపాడుకోవచ్చన్నారు. కోత అనంతరం విత్తనాన్ని శుభ్రపరిచి, తగిన తేమకు ఆరబెట్టి శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఐలయ్య మాట్లాడుతూ విత్తన ధృవీకరణ సంస్థ నిబంధనలు, ప్రమాణాలను పాటిస్తూ విత్తనోత్పత్తి చేపట్టాలని సూచించారు. నాణ్యమైన విత్తనోత్పత్తితో రైతులకు అదనపు ఆదాయంతో పాటు స్థానికంగా నాణ్యమైన విత్తనాల లభ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కావటి రవీందర్, సిఈఓ సూర రవీందర్, ఆత్మ కమిటీ సభ్యులు రాజయ్య, నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ పొనగంటి మల్లేశ్వర్‌రావు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపెట్టకుండా అభివృద్ధి పేరుతో దుకాణాలను తొలగించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని అన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టే ముందు వారికి తగినంత సమయం ఇచ్చి, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా జీవనోపాధికి అనుకూలమైన ఏర్పాట్లు చేసిన తర్వాతే తొలగింపు చర్యలు చేపట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, సెలూన్లు తదితర చిన్న వ్యాపారాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి పరిస్థితిని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు భూపాలపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో భూపాలపల్లి పట్టణంలోని పేదల కోసం సుమారు 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వేషాలపల్లి, భాస్కర్ గడ్డలో నిర్మించినట్లు తెలిపారు. అందులో సుమారు 500 ఇళ్లను తమ హయాంలోనే లబ్ధిదారులైన పేద కుటుంబాలకు అందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నూనె రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై బిజెపి నిరసన



24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్

ప్రజాపక్షం/గణపురం : తెలంగాణలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపు మేకు గణపురం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట బిజెపి నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతులకు ఎదురవుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు పంటలకు నీరు అందించలేక ఇబ్బందులు పడుతున్నారని, అరకొర త్రీఫేజ్ సరఫరాతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు కొనసాగితే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్, బొద్దుల మొగిలి, మాదాస మొగిలిగౌడ్, నాయకపు నరసింహారాములు, మాడిశెట్టి సాంబశివుడు, వద్దం రాజశేఖర్, వేముల రమేష్, రైతులు, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ తొలిముద్దపై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/గోవిందరావుపేట : తాడ్వాయి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పసర సెక్టార్లో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం పసర 5 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద తల్లులకు పోషకాహారం పిల్లల ఆరోగ్యం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు గర్భస్థ దశ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే 1000రోజుల ప్రాముఖ్యతను తల్లులు గుర్తించాలని తెలిపారు మూడు నుంచి ఆరేళ్ల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల్లో 36 సంవత్సరాల పిల్లలకు అందిస్తున్న తొలిముద్ద పథకం ద్వారా పోషకాహార భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు ఒక రోజు ఉప్మా మరో రోజు కిచిడి వంటి అల్పాహారాలను అందిస్తున్నామని వాటిలోని పోషక విలువలను తల్లులు తెలుసుకోవాలని సూచించారు ఎస్ఏఎమ్ ఎమ్ఏఎమ్ కేటగిరిలో ఉన్న పిల్లకు బాలామృతం ప్లస్‌ను తప్పనిసరిగా అందించాలని సూచించారు అన్ని రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై తల్లులకు అవగాహన కల్పించారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాన్ని మన అంగన్వాడీ మన బాధ్యతగా భావించాలని సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా తల్లులు తాము పాటిస్తున్న పోషకాహార ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకున్నారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జ్యోతి ప్రథమ్ కోఆర్డినేటర్ కుమార్ సెక్టార్ టీచర్లు ఆశా వర్కర్ ఆయా తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని వయోవృద్ధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణపై అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అంశాలపై కార్యక్రమంలో చర్చించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

## స్టేషన్‌ఘనపూర్‌లో రెండు బార్లకు దరఖాస్తులు

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్‌లో రెండు బార్లు ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎస్ అంజిరెడ్డి తెలిపారు. జిల్లాలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఏర్పాటుతో పట్టణ జనాభా పెరగడం, పట్టణ స్థానిక సంస్థల పరిధి విస్తరణ నేపథ్యంలో రెండు బార్ల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ ఎక్సైజ్ రూల్స్ 2005 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఈ నెల 27న నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. దరఖాస్తు రుసుము లక్ష రూపాయలు కాగా 12 అక్టోబర్ 2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తులను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని లాటరీ పద్ధతిలో అక్టోబర్ 16న ఎంపిక ఉంటుందన్నారు. అర్హత కలిగిన, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, మిగతా సమాచారం కోసం 8712658996, 8712659006 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

ప్రజాపక్షం/జనగామ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్‌కుమార్ ఝా తెలిపారు. బుధవారం ఆయనొక ప్రకటన చేస్తూ 01 నవంబర్ 2026 నాటికి కనీసం మూడు సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం18 దరఖాస్తును ఎఈఆర్ఓ, నియమిత అధికారికి సమర్పించాలన్నారు. నవంబర్ 6 వరు ఫారం 18 దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 20న ముసాయిదా జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ పూర్తి చేసి నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. అదే రోజు నుండి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, డిసెంబర్ 25లోగా వాటిని పరిష్కరించి డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓకు వినతి

ప్రజాపక్షం/జనగామ : హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ బెన్షాలోం, డిఆర్‌డిఓ భాస్కర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ హమాలీ కార్మికులతో ఎలాంటి చర్చలు జరపకుండా ఐకెపి నిర్వాహకులు ఏకపక్షంగా ఒప్పంద పత్రాలు తయారు చేసి కార్మికులతో బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారన్నారు. ఐకెపి నిర్వాహకులు హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించి రేట్లు నిర్ణయించాలన్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గోదాములు తదితర ప్రాంతాల్లో హమాలీ కార్మికులు అత్యంత కష్టమైన శారీరక శ్రమ చేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు భైరగోని బాలరాజు, నాయకులు గజ్జెల్లి రమేష్, కొంగరి నర్సయ్య, మద్దూరి యాదగిరి, పెండ్యాల శ్రీనివాస్, శాడ వెంకటయ్య, కిష్టయ్య, దస్తగిరి, నరసయ్య పాల్గొన్నారు.